# మృతుల పునరుత్థానము

## (The Resurrection of the Dead)

**లేఖన భాగం:** 1 కొరింథీ. 15:1-58

### ఉపోద్ఘాతం

"మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియ పరచు చున్నాను" (1 కొరింథీ. 15:1).

> *నా కియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖన ముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. 1 కొరింథీ. 15:3, 4.*

> *క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు -మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు? 1 కొరింథీ. 15:12.*

1 కొరింథీ పత్రికలో సంఘం కోసం పౌలు మరలా తిరిగి జ్ఞాపకం చేసి బోధించే చివరి అంశం ఇదే. దయచేసి 2వ భాగం, ఐదవ పాఠంలోని సాహిత్యపరమైన విశ్లేషణను మరలా చూడండి, ఉపోద్ఘాతాన్ని కూడా చూడండి.

పదిహేనవ అధ్యాయంలో ఉన్న మూడు అంత్యకాల సిద్ధాంతాలు ఈ పాఠంలో పరిగణించబడి తాయి:

1. మానవాళిపై సాతాను ఏ విధంగా మరణ అధికారాన్ని పొందాడు? దయచేసి 2వ భాగం, ఒకటవ పాఠాన్ని మరలా చూడండి.
2. నమ్మకస్తులైన క్రైస్తవులు పునరుత్థాన 'ఆత్మలకు" పొందబోయే శరీరం ఎలాంటి స్వభావం కలిగిఉంటుంది? "దేవుని రాజ్యము" అనే నా పుస్తకంలో, 4వ భాగం, రెండవ పాఠాన్ని చూడండి. లేదా మా వెబ్సైట్: http://www.kingdom ofchrist.info ను సందర్శించండి.
3. యేసు దేవుని యొద్దకు తీసుకొని వెళ్లే రాజ్యానికి దేవుని సంఘం ఎలా సంబంధించినదై యుంటుంది? పైన చెప్పబడిన పుస్తకంలో, 4వ భాగం ఉపోద్ఘాతాన్ని చూడండి.

### పాఠం

మృతుల పునరుత్థానం అనే ప్రశ్న బహుశా, చాలా మంది ప్రజలకు "మరొక ప్రపంచం" యొక్క ఆలోచనకు ప్రారంభంగా వుంది. వారు ఇతర ప్రశ్నలు అడుగుతారు -మనం దృష్టి చేత చూడలేనిదేదైనా జరుగుతుందా? సత్యమనేది వుందా? నేనెలా తెలుసుకోగలను? మరణం తర్వాత ఏం జరుగుతుంది? వీటన్నిటికీ మరియు ఇతర యోచనలకు జవాబు ఒక వ్యక్తి యొక్క "ప్రపంచ దృక్పథం"గా నిర్వచింపబడింది. వారి ప్రవర్తనపై దాని బలాన్ని వారు పూర్తిగా ఎరుగకపోయినప్పటికి, ప్రతివారికి ఒక ప్రపంచ దృక్పథం ఉంటుంది. వారి ఆత్మల కొరకైన "మృతులలో నుండి పునరుత్థానం" అనే ప్రణాళికను విశ్వాసం చేత వారు స్వీకరించనంత వరకూ, వారికి దేవుని చేత ఇవ్వబడిన బలమైన అవసరతలలో "భద్రత" అను ఒక అవసరత కొరకు సంతృప్తిని కలిగియుండరు. ఒక శిశువు తన తల్లి గర్భము నుండి బయటకొచ్చిన తర్వాత ఆ శిశువులో ఈ అవసరత కనుపరచబడు తుంది. గర్వంగల తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క భద్రత కొరకైన అవసరతను సంతృప్తిపరచ డానికి వెంటనే చర్య తీసుకుని అనేక సంవత్సరాలు సాధ్యమైనంత వరకూ ప్రతి ఏర్పాటును చేస్తారు. జీవ మరణాలను గూర్చిన ప్రజలందరి ఆలోచనా విధానాలకు బైబిల్ చక్కటి జవాబును ఇస్తుంది. కృపను మరియు సత్యమును రెండిటిని మనం కలిగియుండాలని యేసు వచ్చాడు (యోహాను 1:17). అయినా సరే, చాలా మంది ప్రజలు ఇంకా ఆలోచించే వారు గానే మిగిలిపోవ డానికి ఇష్టపడతారు, ఎందుకంటే వారి "క్రియలు దుష్క్రియలు" గనుక (యోహాను 3:19).

పౌలు ఇలా వ్యాఖ్యానించాడు, "ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైన యెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమైయుందుము." (1 కొరింథీ. 15:19). ఈ సందర్భంలో అతడు క్రైస్తవులకు ఇలా చెప్తున్నాడు, -యేసుక్రీస్తు యొక్క మరణం, సమాధి మరియు పునరుత్థానమందు విశ్వాసముంచిన తర్వాత మరణం తర్వాత జీవితం లేదని మనం నిర్ణయించు కుంటే, మనం దౌర్భాగ్యులమే ఎందుకంటే మనం మన జీవితంలోని మిగిలిన భాగాన్ని ప్రతి ఒక్కరి లాగానే జీవిస్తాం. మన ఉన్నత అవసరతల తృప్తికొరకు మనకొక ప్రణాళిక లేదు (1 పేతురు 1:7). లోకములో పరిపక్వత చెందిన ప్రజలు తమ బలమైన అవసరతలలో భద్రత అను ఒక అవసరతను తీర్చుకునే కార్యక్రమాన్ని కలిగియుండరు. నిర్ణయాలు తీసుకొనుటలో ఇది గొప్ప ప్రభావం చూపినప్పటికి, వారా నిర్ణయాలకుగల కారణాలను గుర్తించరు. మృతుల పునరుత్థానం అనే నిరీక్షణతో జీవించని ప్రజల్లో ఉన్న విచార సందర్భంపై హెబ్రీ గ్రంథకర్త వ్యాఖ్యానించిన మాటలు క్రింద వున్నాయి:

> *కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించు టకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను. హెబ్రీ. 2:14,15.*

వారు మరణభయముతో జీవించాలి. ఈ భయం పూర్తి ఆసక్తికరమైన మరియు సంతోషకరమైన జీవితం జీవించుటకు, ప్రజల ధైర్యాన్ని దొంగిలిస్తుంది. జీవించు ప్రాణిగా మారిన మొదటి మనుష్యుడు ఆదాముపై మరియు జీవించే ఇతర ప్రాణులపై సాతాను మరణ శక్తిని ఎలా

సంపాదించాడు? సాతాను యుక్తిగల వ్యాపారి వేషాన్ని వేసి నమ్మించి ఏదెను తోటలో హవ్వను మోసంచేసాడు (ఆది. 3:1-6; 2 కొరింథీ. 2:11; 11:13). ఆదాము తన భార్య మాట విని మంచి చెడ్డల తెలివిని పొందాడు (ఆది. 3:7, 17, 22). తాము దిగంబరులమని వారు తెలుసు కున్నారు మరియు మంచి చెడులంటే ఏంటో కూడా వారు తెలుసుకున్నారు. ఆజ్ఞాతిక్రమమే పాపం. ఆదాము హవ్వలు అతిక్రమించిన ఆజ్ఞ దేవుడు వారికిచ్చిన నిబంధనలో పొందుపరచబడి వుంది (ఆది. 2:15). పాపం మరియు మరణం ఒక్క మనుష్యుని ద్వారా లోకంలోకి ప్రవేశించాయి. అందరూ పాపం చేసారుగనుక ప్రజలందరికీ మరణం సంప్రాప్తమయ్యింది (రోమా 5:12-14).

అందరూ ఎందుకు పాపం చేసారు? జవాబు ఏమిటంటే, "మనం అందరం మంచి చెడుల తెలివిని కలిగియున్నాం." ఈ ఆత్మీయ మరణ ప్రక్రియ ఒక వ్యక్తి అంతరంగ పురుషుడు పరిపక్వత చెందే వరకూ జరగదు. పరిపక్వత అనగా యౌవనుల హృదయాలు, మనస్సులు మరియు మనస్సాక్షులు వారి శరీరాలతో పాటు ఎదగటం. బద్రత మరియు ఇతర సహజ అవసరతలకొరకు తృప్తిని పొందుటకు "నేర్చుకొను మార్గము"ను ఎన్నుకొనుటలో ప్రతావారి వ్యక్తిత్వము అభివృద్ధిచెందుతుంది. "కొండమీద ప్రసంగము" అను నా పుస్తకములో ఒకటవ భాగం, మొదటి పాఠం చూడండి. యౌవనస్తులు "కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును" (యెషయా 7:15, 16).

ఏదోఒక సమయములో, యౌవనస్తులు అర్థం చేసుకునేదేమిటంటే, వారు తమలో తామే మనస్సులో న్యాయస్థానాన్ని (కోర్టును) కలిగియుండటం ప్రారంభిస్తారు (రోమా 2:14, 15). వారొకవేళ వారు గ్రహించిన మంచి చెడుల జాబితాను విస్మరించినట్లయితే లేక విస్మరించినప్పుడు వారు జ్ఞాపకం చేసుకోగలరు గనుక వారి ప్రవర్తను అపరాధంగా ప్రకటిస్తారు. ఇది వారి మనస్సాక్షి మీద ఒక గుర్తుగా మారుతుంది. వారి పాపమనే అపరాధం వారిని దేవుని యొద్ద నుండి వేరు చేస్తుంది. వారు ఆత్మీయంగా మరణించిన వారవుతారు. "మరణపు ముల్లు పాపము." (1 కొరింథీ. 15:56). మరణం అనేది సాతాను రాజ్యంలో మానవ ఉనికికి తక్కువ నాణ్యతగలది (1 కొరింథీ. 5:5). మరణంలో పాపం ఏలును (రోమా 5:21).

దేవుడు ప్రస్తుతం యెవడును నశింపవలెనని యిచ్ఛయించటం లేదు (2 పేతురు 3:9). గనుక 1 కొరింథీ. 15:20-23లో ఉన్న దానిని వినాలని కోరుకునే మనందరి కోసం పౌలు పరిశు ద్ధాత్మ ద్వారా యేసు సహాయంతో దీనంతటిని పనిచేయించాడు. దయచేసి ఈ లేఖనాన్ని చదివి, విషయాన్ని ధ్యానించండి. విశ్వాసములో తృప్తిని అంగీకరించనివారు, వారిక్షేమానికైన అవసరతల కొరకు సహాయపడు తగిన ప్రణాళికను కలిగిఉండరు. వివరాలు క్రింద ఉన్నాయి:

"ఆదాము మొదటి మనుష్యుడు జీవించు ప్రాణిఆయెనని వ్రాయబడి యున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మఆయెను." (1 కొరింథీ. 15:45). "ఆదాము, శరీరధారియైన దేవుని కుమారుడగు నజరేయుడగు యేసుకు గురుతై యుండెను" (రోమా 5:14). "కడపటి ఆదాము" మరియు "రాబోవువాడు" యేసుక్రీస్తు.

> *ఆత్మసంబంధమైనది మొదట కలిగినది కాదు, ప్రకృతి సంబంధమైనదే మొదట కలిగినది; తరువాత ఆత్మ సంబంధమైనది. మొదటి మనుష్యుడు భూ సంబంధియైమంటి నుండి పుట్టినవాడు, రెండవ మనుష్యుడు పరలోకము నుండి వచ్చినవాడు. మంటి నుండి పుట్టిన వాడెట్టివాడో మంటి నుండి పుట్టినవారును అట్టివారే, పరలోక సంబంధి యెట్టివాడో పరలోక సంబంధులును అట్టివారే.*
>
> *1 కొరింథీ. 15:46-48.*

పైనున్న లేఖనాలు "ఆదామునందు/క్రీస్తునందు" అనే వేదాంతము (బోధకుసంబంధించినది). మానవుని పతనం తర్వాత ఇది మానవ జీవితం యొక్క వాస్తవికత యైవుంది (రోమా 8:18-21). సత్యమేమిటంటే, "ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు." (1 కొరింథీ. 15:22). పరిపక్వత చెందిన వారందరూ ఆత్మీయంగా చనిపోయారు మరియు క్రైస్తవులు భౌతికంగా చనిపోతారు. "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12) అనునది కృప. క్రీస్తు శరీరంలో పనిచేసే క్రైస్తవులు పరలోక సంబంధులైయున్నారు (ఎఫెసీ. 2:7; హెబ్రీ. 9:23). క్రీస్తునందున్న దేవుని సంఘం కూడా "పరలోక యెరూషలేము"గా వుంది (హెబ్రీ. 12:22, 23).

మానవజాతికి దేవుడు ఒకేఒక నమూనాను వాడెను, అది ఆదాము; "ఆయన యొకని (ఆదాము) నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి" యున్నాడు (అపో. కార్య. 17:26). యేసు శరీరధారియైయున్నప్పుడు దేవుడు యేసును "ఆదామునందు" అనే శరీరంతో ఏర్పాటు చేసాడు. లూకా 3:23, 38లో ఆయన వంశావళిని చూడండి. మానవులైన మనం తెలుసుకొనే శక్తిని ఆదాము నుండే స్వతంత్రించుకున్నాం (రోమా 5:14). ఈ విషయంలో మనం దేవునివలె మారాము. సమస్య ఏంటంటే, ప్రతి పరిస్థితిలోను దైవత్వం మంచిని ఎన్నుకోవడం జరుగుతుంది, కాని మనం ఎన్నుకోలేము. క్రొత్త నిబంధనలోని జీవ నియమానికి సంబంధించిన **మంచి చెడులను** గూర్చిన సత్యాన్ని బోధించి ప్రదర్శించటానికే యేసు భూమి మీదకు వచ్చాడు. ఈ నిబంధనలో సిలువలోని కృప కూడా అనుగ్రహించ బడింది (హెబ్రీ. 10:16, 17; మత్తయి 26:28). సాతాను మరణ అధికారాన్ని ఎలా పొందాడో మనం గ్రహించాం, అలాగే అపవాది శక్తి నుండి క్రైస్తవులను యేసు ఎలా విడిపించాడో కూడా మనం తెలుసుకున్నాం.

"ఆదాము నందు క్రీస్తునందు" అను వేదాంతపు ఆయుధముతో, మన స్వంత భౌతిక మరణం యొక్క వాస్తవికతను గూర్చి ఆలోచించడానికి, ధ్యానం చేయడానికి మరియు అంగీకరించటానికి మనం సిద్ధపడ్డాం. పరిపక్వతలేని యౌవనుల మరియు క్రైస్తవుల ఆత్మలు నీతిని బట్టి సజీవంగా ఉన్నాయి. మనం మన తండ్రియైన దేవునితో క్రీస్తునందు సహవాసంలో ఉన్నాము; అయినా సరే, పాపాన్ని బట్టి మరణానికిలోనయ్యే శరీరాలలో మనం జీవిస్తున్నాం (ఆది. 2:17 ; రోమా 8:10). "ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారనే మృతుల పునరుత్థానమును కలిగెను." (1 కొరింథీ. 15:20, 21). భౌతిక మరియు ఆత్మీయ మరణం రెండు ఆదామునుండి వచ్చాయి. క్రైస్తవులకు ఆత్మీయజీవితం మరియు భౌతిక మరణం నుండి పునరుత్థానము, శరీరధారియైన దేవుని కుమారుడగు, నజరేయుడైన యేసుద్వారా వచ్చాయి (1 పేతురు 1:3-5). ఇక మిగిలిన ప్రశ్న ఏమిటంటే మన ఆత్మీయ శరీరాలు ఎలా ఉంటాయి? అపొస్తులుడైన యోహాను క్రింది జవాబును ఇచ్చాడు:

> *ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. 1 యోహాను 3:2.*

యేసుక్రీస్తు ఎవరో మనకు తెలుసు మరియు మనం సువార్తలలో ఆయనతో పాటు ప్రయాణం చేయడం వలన ఆయన గుణాన్ని గూర్చి, వ్యక్తిత్వాన్ని గూర్చి తెలుసు కోగలం. ఆయన భూమి మీద ఉన్నప్పుడు ఎదుర్కొన్న ఒక్కొక్క సందర్భం ఆయన్ని మరియు తండ్రిని బయలుపర్చింది (యోహాను 14:8-11). ఆయనను గూర్చి మనకు తెలియనిది అంతా ఆయన శరీరమే. క్రైస్తవులు మృతిపొందిన తరువాత శరీర పునరుత్థానం అనే వేదాంతాన్ని పౌలు కొరింథీయులకు మరియు మనకు వివరించాడు:

> *మృతుల పునరుత్థానమును ఆలాగే, శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయ మైనదిగా లేపబడును; ఘనహీనమైనదిగా విత్తబడి మహిమ గలదిగా లేపబడును; ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధమైన శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మ సంబంధమైన శరీరము కూడ ఉన్నది. 1 కొరింథీ. 15:42-44.*

పునరుత్థానం చెందిన శరీరాన్ని గూర్చి పైన చెప్పబడిన వివరణతో మనం ఖచ్చితంగా తాకబడ్డాం. అయినా మనలో కొంత మందికి ఇంకా ఒక ప్రశ్న మిగిలి ఉండవచ్చు. అది నా శరీరంలానే ఉంటుందా?, ఈ అక్షయమైన, మహిమగల శక్తివంతమైన ఆత్మీయ శరీరంలో కొన్ని భాగాలు తొలగించబడతాయా? దైవిక జవాబు కొరకు దయచేసి 2 కొరింథీ. 5:1-10 జాగ్రత్తగా చదవండి. పౌలు వ్యక్తిగత పద్ధతిలో క్రైస్తవ శరీర రూపాంతరం గురించి తెలియజెప్పాడు. ఈ భూమి మీద ఉన్న గుడారంలో ఉంది నేనే మరియు నిత్యమైన నివాసంలో ఉండేది కూడా నేనే. ఈ లేఖనంలో తెలియజేయబడిన రెండు స్థితుల్ని దయచేసి గమనించండి. ఒకటి, దేవుడు "ఆత్మ అను సంచకరువును మనకనుగ్రహించియున్నాడు." మన మరణ సమయంలో పరిశుద్ధాత్మతో మనం సహవాసంలో ఉన్నప్పుడు మాత్రమే మనం క్రొత్త శరీరాన్ని గూర్చిన దేవుని సంచకరువును కలిగియుంటాం (రోమా 8:9-11). అప్పుడు "దేహముతో జరిగించిన" వాటిని గూర్చి చర్చించడానికి "క్రీస్తు న్యాయ పీఠము ఎదుట" మనం కనబడవలసిన సమయం వస్తుంది (2 కొరింథీ. 5:10).

ఇదంతా క్రమంగా జరుగుతుండగా, ఇప్పుడు యేసు ఆనందిస్తున్నటువంటి శరీరం లాంటిది మనం పొందుతాము. కాని ఇది కేవలం మనం దేవునితో జీవించే జీవితాలకు ప్రారంభం మాత్రమే (ప్రకటన 2:7, 11, 17; 3:5, 11, 12, 21). అలాగే మనం నిత్యజీవం మరియు దేవునిరాజ్యం అనే వాటిని స్వతంత్రించుకుంటాము (మత్తయి 19:29; 25:34). దేవునిరాజ్యాన్ని స్వతంత్రించుకునే దానిలోని మన విశ్వాసం మరియు దానియందలి జీవితం క్రైస్తవులకు అనుగ్రహింపబడిన అన్ని ఇతర వేదాంతాలను అధిగమిస్తుంది. మన ప్రస్తుత గురి మహిమ, ఘనత మరియు అక్షయత. మన స్వాస్థ్యము ఆ స్వాభావిక అవసరతలను మహిమ, ఘనత మరియు సమాధానముతో సంతృప్తి పరుస్తుంది (రోమా 2:7,10). మనం పరలోకానికి కేవలం వెళ్ళటమే కాదు దానిని స్వతంత్రించు కొంటాము. క్రైస్తవుని భౌతిక మరణాన్ని గూర్చి సంతోషంగా ఉండటం కోసం మన స్వాస్థ్యము పౌలు చివరి గొప్ప విక్రయ స్థలము.

> *సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు. ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించుము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. 1 కొరింథీ. 15:50, 51.*

ఇప్పుడు మనం మన పునరుత్థానం గురించి అర్థం చేసుకున్నాం గనుక "మరణిస్తున్నప్పుడు క్రైస్తవునిగా శ్రమపడటం" అనే దానిని గూర్చి మనం మాట్లాడటానికి సిద్ధపడ్డాం. మొదట యేసు రాకుండాఉంటే క్రైస్తవులంతా చనిపోయేవారైయున్నారు గనుక, మనం ధైర్యంగా చనిపోవడానికి మనల్ని మనం సిద్ధపరచుకోవాల్సిన అవసరం ఉంది; లేదంటే సహించడానికి మనం పిలువబడిన శ్రమలో ఏ విధమైన విలువ ఉండదు. నేను చనిపోతానా అనేది ప్రశ్న కాదు కాని, నేను చనిపోయే తీరుకి అర్థం ఉంటుందా? అనేది ప్రశ్న. అపొస్తులుడైన పౌలు తాను ధైర్యంగా చని పోయేలా సహకరించుటకు ఫిలిప్పీయుల ప్రార్థనలను అడాగాడు. అతడొకవేళ దేవునికి మహిమను తీసుకు వచ్చుటకు ధైర్యంగా చనిపోతే, ఇతరులు దేవుని వాక్యాన్ని ప్రకటించుటకు ప్రోత్సాహింపబడ తారు అని అతడు తలంచాడు. ఫిలిప్పీ. 1:12, 20 చూడండి. అతడు దీనిని యేసు నుండి

నేర్చుకున్నాడు (యోహాను 17:1-3). మరణంలో ధైర్యంగా శ్రమపడటం అనేది మనం ప్రసంగించటానికి మనకుండే చివరి అవకాశం కావచ్చు. మన నిత్య బద్రత కొరకు యేసు ద్వారా దేవుడు ఏర్పాటు చేసిన మొదటిమెట్టు మన భౌతిక మరణమని మనం నమ్మేనంతవరకు మనం దానిని గూర్చిన భయంనుండి విడిపింపబడము.

లోకరాజ్యములోని దేశాలు ఇప్పుడు "బద్రత" అను ధ్వజము క్రింద ఎన్నడూ ఎరుగనటువంటి ధనాన్ని ఉపయోగిస్తున్నారు. వ్యక్తులు మరియు దేశాలు ఫలవంతముగా మరియు ఉత్పాదకముగా జీవించు జీవితాలలో, మరణభయం ధైర్యాన్ని దొంగిలిస్తుంది. భయమున్నచోట ప్రేమ ఉండదు (1 యోహాను 4:18). శత్రువులను ప్రేమించుట నేర్చుకొనని ప్రజలు, వారి సొంత మరణభయము చేత, వారు వీరిని లోబరచుకొంటారనో లేక చంపుతారనో అనుకొంటారు. దేవునికి తిరిగి ఏమీ ఇవ్వలేని ప్రజలకు సహాయపడుటకు, దేవుని ప్రేమ లభ్యమవుతుంది. దేవుడు ప్రేమస్వరూపి మరియు ఆయన పాపక్షమాపణ, ప్రతి విశ్వాసిలో ఇదే ప్రేమను పురికొల్పాలి (మత్తయి 5:43-48).

దేవుని యొద్దకు యేసు తీసుకుని వెళ్లే రాజ్యానికి దేవుని సంఘం ఎలా సంబంధించిందై యుంది? ఇది మనం అర్థం చేసుకోవాల్సిన అంత్యకాల సంబంధమైన మూడవ సిద్ధాంతము. మనం దేనినైతే అర్థం చేసుకోమో దానియందు మనం విశ్వాసం ఉంచలేము. మనలో దేవుడు సృష్టించిన అవసరతలను బట్టి, ఈ స్వాభావిక అవసరతలను ఏవి తీరుస్తాయని మనం నమ్ముతామో వాటియందు మనం విశ్వాసాన్ని కలిగియుంటాం. ఈ పాఠంలో మనం ఏం నేర్చుకున్నామో దానియందు మనకు విశ్వాసం లేకపోతే సమాధానం, మహిమ మరియు ఘనతను ఇచ్చే భద్రత కోసం ఇంకా వేరే చోట వెదుకుతాం. మనకది కన్పించదు; కాబట్టి, మన జీవితాల్లో మిగిలిన భాగాన్ని మరణ భయంతో జీవిస్తాం. దయచేసి 1 కొరింథీ. 15:24-28 చదవండి మరియు 4వ భాగం, ఏడవ పాఠాన్ని మరలా పరిశీలించండి. క్రింద సంగతులను గమనించండి;

1. పరలోకమందును మరియు భూమి మీదను యేసుకు సర్వాధికారం ఇయ్య బడింది కాని దేవుడు తనను తాను యేసు అధికారం క్రింద ఉంచుకోలేదు (మత్తయి 28:16). మానవాళి నివసించేచోటైన విశ్వం నుండి దేవుని కోసం వ్యవసాయం చేసి ఫలాన్ని ఇవ్వడానికి దేవుని నిత్యరాజ్యంలోని ఆవరణలోనే యేసుకు అధికారమియ్యబడింది. దేవుని నిత్యరాజ్యం కోసం పిల్లల్ని వృద్ధి పరిచేలా యేసురాజ్యం ఉనికిలోఉంది. క్రీస్తురాజ్యం గురించి లేఖనాలు మాట్లాడుతున్నప్పుడు, దేవుని పరలోకరాజ్యానికి సంబంధించి ఆయన పరిపాలనలోని ఉద్దేశాన్ని గురించి మనం ఆలోచించాల్సిన అవసరత ఉంది. ఒక్కరాజ్యం మాత్రమే ఉంది (ఎఫెసీ. 5:5).
2. మానవాళిని సృష్టించడంలోగల దేవుని ఏకైక ఉద్దేశాన్ని నెరవేర్చడం కోసం, సంఘమును దిరిగి దేవుని యొద్దకు తెచ్చుట కొరకు యేసు తన సంఘాన్ని కట్టాడు (మత్తయి 16:18; 2 కొరింథీ. 6:18; రోమా 8:28-30). అపొస్తలుల కార్యముల గ్రంథం రెండో అధ్యాయంలో ఈ కార్యక్రమం పూర్తిగా దేవునిచేత, యేసుక్రీస్తుచేత మరియు పరిశుద్ధాత్మచేత ప్రారంభించబడింది.
3. యేసుకు అధికారమియ్యబడిన దేవుని రాజ్య ఆవరణను గూర్చి పౌలు ప్రకటించడానికి వెళ్లాడు (అపొ. కార్య. 20:25). అతడు అకయలోని కొరింథు పట్టణమందు దానిని ప్రకటించాడు (1 కొరింథీ. 15:1; 2 కొరింథీ. 1:1). సువార్త పిలుపును స్వీకరించి విధేయులైన వారు సాతానురాజ్యము నుండి "బయటకు పిలువబడినవారై" దేవునిరాజ్యంలోనికి బదిలీ అయ్యారు (అపొ. కార్య. 26:18; కొలొస్స. 1:13). కొరింథులోని దేవుని సంఘమైన ఈ క్రైస్తవులే ఈ పత్రికలను పొందారు.
4. అందరూ మరణిస్తారని ఈ క్రైస్తవులకు తెలుసు; అయినా సరే, ఎవరో **మృతుల పునరుత్థానం లేదనే** సద్దూకయ్యుల నాస్తిక సిద్ధాంతాన్ని ప్రకటిస్తున్నారు (లూకా 20:27; అపొ. కార్య. 4:2; 1 కొరింథీ. 15:12). ఈ పాఠం యొక్క వాక్య భాగంలో పౌలు వ్రాసిన వేదాంతం యొక్క పని ఇదే. మనము చారిత్రాత్మక విశ్లేషణ చేసినప్పుడు, పత్రిక యొక్క ఉద్దేశాన్ని అర్థం చేసుకొంటే, మనం చదువుతున్న పత్రికలో క్రైస్తవుల కోసం తెలియజేయబడిన వేదాంతాన్ని మరింత చక్కగా అర్థం చేసుకోగలుగుతాం.
5. క్రైస్తవులు ఒక్కసారి తమ శరీరాలను విడిచిపెడితే, సంఘం అనే ఉద్దేశం కాలములో చరిత్రకు సంబంధించిన అంశం అవుతుంది. ఇప్పుడు మనం ఒక అన్యోన్యమైన సహవాసములో కలసియున్నాం కాని ఒకసారి మనం చనిపోయాక ఈ ఉద్దేశం పూర్తి చేయబడుతుంది. సంఘం తిరిగి దేవుని యొద్దకు వెళుతుందని పౌలు చెప్పలేదు.
6. రాజ్యము దేవుని యొద్దకు తిరిగి వెళుతుంది (1 కొరింథీ. 15:24). రాజ్యములో ఉన్న ఈ ప్రజలు ఎవరు? స్వాస్థ్యమును గూర్చి మరియు క్రొత్త శరీరాన్ని గూర్చి యోగ్యులని యేసు తీర్పు తీర్చే సంఘసభ్యులు ఈ ప్రజలు. దేవుని కుమారులు మరియు కుమార్తెలైన వారు ఇప్పుడు లింగభేదములేని శరీరాన్ని స్వతంత్రించు కుంటారు. దేవుని సంఘమందలి నమ్మకస్థులైన సభ్యుల్ని యేసు క్రొత్త శరీరంలో దేవుని యొద్దకు చేరుస్తాడు. పరలోకమందు వివాహానికి ఏ కారణమూ ఉండదు (లూకా 20:34-36). సంఘం మరియు స్త్రీ పురుషులైన ప్రజలు అను రెండు ఉద్దేశాలు గతిస్తాయి.

7. "మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు స్వరములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును" (1 కొరింథీ. 15:28). దైవత్వాన్ని గూర్చి త్రిత్వమని మాట్లాడువారికి ఇది పరిష్కారాన్ని ఇస్తుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఒక వేళ మన "ప్రపంచ దృక్పథం" గనుక మన ప్రవర్తనను ప్రభావితం చేయగలిగితే ఎలా ప్రభావితం చేస్తుంది?
2. కొరింథీ సంఘసభ్యులు తమ పునరుత్థానం మరియు క్రొత్త శరీరం అనే వాటియందు తమ విశ్వాసాన్ని కోల్పోతే, వారి స్వాభావిక అవసరతలలో సంతృప్తి పొందడానికి వేటికి ఖచ్చితమైన కార్యక్రమం ఉండదో తెలియజేయండి.
3. ప్రజల్ని పిరికివారుగా చేసే నేరస్తుని పేరు ఏమిటి?
4. సాతాను మరణాధికారాన్ని ఎలా పొందాడో ఓ చిన్న పారాగ్రాఫ్ వ్రాయండి?
5. "కడపటి ఆదాము" మరియు "రాబోవువాడు" ఎవరు?
6. పరిపక్వతగల ప్రజలంతా తమ జీవితం మరియు మరణం గూర్చి తెలుసుకోవాల్సిన సత్యం ఏమిటి?
7. ఒక వ్యక్తి జీవాన్ని గూర్చి మరియు మరణాన్ని గూర్చి సత్యం తెలుసుకున్న తర్వాత, వారికి కృప ఎందుకు అవసరమైయున్నది?
8. ఒక పరిపక్వతగల వ్యక్తి తన భౌతిక మరణాన్ని గూర్చి తీవ్రంగా మరియు లోతుగా ఆలోచించడానికి ఎప్పుడు సిద్ధపడతాడు?
9. నమ్మకస్థులైన క్రైస్తవులు పొందే శరీరం ఎలా ఉంటుంది? అను ప్రశ్నకు సులభమైన జవాబు ఏమిటి?
10. మన ప్రస్తుత శరీరం నుండి మన పునరుత్థాన శరీరంలోకి మారుటను గూర్చి 2 కొరింథీ. 5:1-10 క్రైస్తవులకు సహాయపడుతుంది. మనం మన క్రొత్త శరీరాన్ని పొందడం కోసం రెండు స్థితులు వున్నాయి అని అర్థం చేసుకున్నాం. అవేమిటో వాటి పేర్లు చెప్పండి?
11. దేవుని యొద్దకు యేసు చేర్చే రాజ్యానికి దేవుని సంఘం ఎలా సంబంధించిన దైయుంది?
12. 1 కొరింథీ పత్రిక పదిహేనవ అధ్యాయం అధ్యయనం చేసిన తర్వాత మీరు మరింత భద్రతను భావిస్తున్నారా?